# పిలుపు ఎప్పుడొస్తుందో!

అవసరాల రామకృష్ణారావు

పెరట్లో మళ్ళీ గొడవ మొదలైంది.

మా కాలూ, మా ఆవిడ సుబ్బులూ, ళ్ళీ
కేక లేసు కుంటున్నట్టున్నారు.

"పదకొండు దాటుతోంది. ఈ ముసిలి ప్రా ణా
నికింత పిండాకూడు తగలెయ్యకపోతే నె మ్మ
సిల్లి పోతుందనే జ్ఞానం కట్టుకున్నదానికే ను.
ఇంక ఆ మా కాల్ని అనుకోడం దేనికి! ంక
ట్రవణమూర్తి, ఎప్పుడు తీసికెడతావ ర్యా
నన్నూ!"

చేతిలో భాగవతం పక్కన పెట్టి, డక
కుర్చీలో జారబడ్డ నేను, ఎదుట బల్లపై ేర
నీరసంగా కాళ్ళు జాచాను. ఎడంచేతి ంగ
రపు వేలుకి ఉన్న వెంకన్న మూర్తిని నుం టికి
తాకించాను.

"అనాథ రక్షకా! అది మధ్యాంతరపి త్తా,
రిటైరయిన మర్నాటి నుంచీ ఇలాగే యూ
పడక కుర్చీలో కూచుని, ప్రతినిత్యం న్ను
కొలుచుకుటున్నాను. ఇంకా నా మీద
దయరాలేదా తండ్రీ!"

పారవశ్యంతో కళ్ళు చెమర్చాయి. తు ంచు
కున్నాను. 'ఏమే దాహం వేస్తో ది.
మంచి నీళ్ళివ్వా నా మొహాన్న కొట్టు'
బుర్రెత్తి లోపలికి అరిచాను.
ఉహుఁ జవాబు లేదు!

వేవే ఆయాసపడుతూ లేచి, గొంతు ఓ పు
కుని, మళ్ళీ కూలబడ్డాను. ఇప్పుడు పె ట్లో
గొడవ లేదు.

ఏవో కబుర్లు, పెద్ద గొంతుకలు పెట్ట కుని,
చెప్పేసుకుంటున్నారు. ఇవతల మె డ్ని
చచ్చినా పట్టించుకోని మహా పవిత్ర స్థా
భార్య! ఇప్పుడు అనుకుని ఏం లాభం

నలభై ఏళ్ళకిందే ఉండవలసింది ఆ ద్ధి.
మా అమ్మ మొత్తుకుంటూనే ఉండేదిట ాళ్ళ
సంప్రదాయం మంచిది కాదంటూ. మా
నాన్నే కట్నం డబ్బులకి కక్కుర్తిపడి న్ను
బలిచేశాడు.

ఆ రోజుల్లోనే ఊరంతా కోడైక సింది
చిన్నప్పుడే ముండమోపి యిల్లు చేరిన
సుబ్బులు ఆఖరి మేనత్త, అంబుజం గ ంచి.
వినాయక వ్రత పారాంశం ఆవిడ వం పట్టిం
చుకున్నట్టుగా మరొకరు పట్టించుకున్నట్టు లేదు.
ఆ వ్రతం ఆచరించడంలో ఉన్న గో తనం
గురించి చెబుతూ ఓ వాక్యం ఇలా ఉం ంది:
ఈ వ్రతమును విధవలు ఆచరించిరేని రి ఏ
జన్మమునందును వైధవ్యము బొంద

దానికి అంబుజం వ్యాఖ్య యిలా ందో
ఏమో మరి! "ఎంత గొప్ప సందేశం ఇ చ్చావ్
వినాయకా! ఇద్దరు భార్యలు ఉన్నా, చ యా
మోహిని కనబడితే ఒంటిమీద బట్ట డా
లేకుండా గంటకి నూరు మైళ్ళ స్పీడులో పరి
గెత్తేడు మీ నాన్న! ఆ శివుడికి తగిన కొడు
కువి అనిపించావ్! నీ వ్రతం ఆచరి ాను.
మరి ఏ జన్మమునందును వైధవ్యము న ందను.

అయితే ఇంకా, నాకు ఇరవై రాలేదు. ఈ జన్మ సంగతి ఏం చెప్పేవ్ గణేశా!" అని.

నాలుగు రోజులు ఆలోచించిందిట, "ఓహో అనాథరక్షకా, ఇదియా నీ సూచన?" అనుకుందిట. పాతేరుతో పారిపోయిందట! చెడిపోయింది పోతేపోయిందిగాని, మనమల్ని ఎత్తిన వయసులో యీ రోజుకూడా దీన్నిలా నవ్వుతూ వివరిస్తుందే, ఈ సుబ్బులు కేం దొబ్బడాయి!..........

"చూడూ, గేటు తలుపు సరిగ్గా వేసుకు మరీ వెళ్లు"

"అమ్మయ్య, నూకాలు వెళ్ళిపోతున్నట్టుంది, సందులోంచి యిద్దరూ వీధిలోకి వచ్చినట్టున్నారు.

వెంటనే గేటు తలుపు వేసుకుని లోపలికొస్తే ఆడదాని ప్రత్యేకత ఏముందీ! అక్కడ గంటసేపు మంతనాలు! ఇంతకీ ఎవరితో? బియ్యం బాగు చెయ్యడానికి వచ్చిన దాసీ పీనుగతో! ఈలోగా కట్టుకున్నవాడు, మహా అయితే కళ్ళు తేలేస్తాడు, అంతే కదా!

నూకాలు చంకనున్న పిల్ల పిశాచాన్ని ఉద్దేశించి కాబోలు మా సుబ్బులు సలహా: "చూడూ, ముద్దొస్తోంది ముండ. ముద్దెల వాయించినట్టు వాయించేస్తున్నావ్, చేతులెలా వస్తున్నాయే నీకు, నీ మొహం మండ! అవును గాని, నే చెప్పింది గుర్తుందా? ఇలాంటి వాటిలో నువ్వూ నీ మొగుడూ సిగ్గు పడితే, మిమ్మల్ని చూసి మీ పిల్లలు సిగ్గు పడతారు! నీ చంకనున్న చిన్న రంకులాడి తర్వాత అప్పుడే మీకింకా యిద్దరు పిల్లలా?. ఛ! వారం రోజుల్లో వచ్చి ఆ కబురు చెప్పక పోయావో కత్తి పట్టుకు నేనే మీ యింటికి వస్తాను, జాగర్త!..."

మాటలు వినపడకుండా మఫ్లరు మరింత చెవుల దగ్గరగా చుట్టుకుని భాగవతం విప్పేను:

"అరవిందంలోలకంటె కోమలములై అందంబులై ఉన్న నీ చరణంబుల్...."

కళ్లు మూసుకున్నాను ఆ భావనలో ఎంత మాధుర్యం! ఆ భాషలో ఎంతటిసౌకుమార్యం! ...."ఏమిటీ, ఆ దుఃఖం అంతా వంట ఆలశ్యమైందనే!"

రెండు కప్పులతో కాఫీ తెచ్చి ఒకటి నా చేతికిచ్చి అక్కడ కూలబడింది సుబ్బులు. ఆప్యాయంగా అందుకోక తప్పలేదు. "మరేం చెయ్యను చెప్పండి. ఆ నూకాలు బొత్తిగా పేచీ కోరు. ఏదైనా చేతనవునుగానీ ఆ బియ్యం బాగు చెయ్యడం నాకు వచ్చింది కాదు. బొత్తిగా నూకలూ ధాన్యమూ ఏర లేక ప్రాణాలు పోతున్నాయి. కబురు పంపగా పంపగా ఇన్నాళ్లకు దొరికింది. ఇప్పుడే కూర పడేశాను ఉడకగానే పోపు వేసి పిలిచేస్తాను. అందాకా దీన్తో తృప్తి పడండి. అంతేగాని కంట తడిపెట్టు కుంటారా? ఛ....నాకూ వేళ దాటిపోయి కళ్ళు గిర్రున తిరుగుతున్నాయి. గొంతుకైతే పెద్దది గాని నాకూ మీ మనవరాలి వయస్సేం కాదు గదా!"

అంటూ నవ్వుతూ పడకుర్చీని ఆనుకు కూచుంది కాఫీ చప్పరిస్తూ ఇంకో అప్పుడైతే రంకెలేద్దునేమో, స్ట్రాంగ్ కాఫీ యిచ్చింది. అన్నపూర్ణ అంత గొప్పది కాకపోవచ్చును గాని కాఫీ పూర్ణని కాదనలేం గదా! అయినా పుస్తె కట్టిందలా పాడై పోతుంటే బొత్తిగా ఊరుకోలేకపోయింది. బాధ్యతగల నా ప్రాణి. ఇంకా కొంచెం దగ్గిరగా పిలిచి తలమీద చెయ్యి వేసి మొదలెట్టేను.

'చూడొసే సుబ్బులూ.... అమ్మమ్మ వయసయితే వచ్చింది గాని అమ్మాయి జ్ఞానం మించలేదు నీకు. జీవుణ్ణి నిలుపుకోకపోతే ఆ దేవుడికే అపకారం చేసినట్టవుతుంది గనక రెండు పూటలా యింత ముద్ద మింగక తప్పదు గనక ఆ పని కాస్తా పూర్తిచేసి మిగిలిన కాలమంతా ఆ సర్వేశ్వరుణ్ణి ధ్యానం చేసుకుంటూ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూడవలసిన సమయం మనది. పోయే కాలం గాని వచ్చే కాలం కాదుకదా! ఇలాంటప్పుడు పనికిమాలిన కబుర్లచే కాలం వృధా చెయ్యడానికి లేదు. రోజు రోజంతా అలా ఏదో వాగుతూ ఉంటావు. ఎక్కళ్ళేని ఊసులూ నీకే. ఇరుగు పొరుగు అన్ని భోగట్టాలు నీవే. ఎవరెవరి బాగోగులూ నీవే. ఇలా అయితే నీ ఆత్మకి విముక్తి ఎప్పుడే వెర్రిదానా! రోజుకి ఓ గంటసేపయినా త్రికరణశుద్ధిగా ఆపరాత్పరుణ్ణి తలుచుకోకపోతే చివరకి నీకు దిక్కెవరే పిచ్చి మొహమా! అరవై ఏళ్లు దాటినా యింకా యీ శక్తులు మిగిల్చినందుకు ఆ పరంధాము

దీకి మనం కృతజ్ఞత చెప్పుకోవాలి. ఈ తనువు ఎల్లకాలం యిలా ఉండిపోతుందనుకున్నావా? నిలువునా పుల్ల విరిగిపోతుంది, ఇలా లెక్చరిస్తున్నానే, యీ స్వరం శాశ్వతం అనుకున్నావా? గొంతుక తడారిపోతుంది అంటూంటే నోట్లోకి నీళ్లొచ్చినట్టయి తడబడింది మాట" సుబ్బులు లేచి నిలబడింది.

"పన్నెండు దగ్గిరవుతోంది. పడవలసింది పడకుండా యింకా ఉపన్యాసాలు యిస్తూంటే ఏదైనా అవుతుంది. కూర మాడు వాసన వస్తున్నట్టుంది. ముందు భోజనాలు అవనీండి."

అలా వెళ్ళిపోతే ఊరుకుందునేమో. ఎంత పమిట చెంగున మూతి దాచినా ఆ కళ్ళలో వెటకారం పసిగట్టి నాకు ఒళ్ళు మండిపోయింది. రోజుకి నూటొక్క మంత్రం జపించి ద్వంద్వాతీతంగా బతుకు వెళ్ళబోస్తున్న జ్ఞానిని—అంతగా ఆకలికి ఆగలేని క్షుద్ర వెధవగా నన్ను అర్థం చేసుకుందా?

"ఆ వంటేదో పూర్తి చేసిరా. నే చెప్పదల్చుకున్నది పూర్తయితే గాని ఇవాళ భోజనానికి లేచేదిలేదు. అన్నాను కంఠంలో లేని గట్టిదనం తెచ్చి పెట్టుకుని. వినిపించుకోనట్టు లోపలికి విసురుగా వెళ్ళిపోయింది. ఓ పది నిమిషాల్లో వచ్చింది. వస్తూ మరో కప్పు కాఫీ తెచ్చింది. ఇంత కంటె యివాళ్టికి మరి పాలు మిగిలాయికావు. మీ కివ్వాలని మనసు పీకుతోంది గాని మీ మాటలు విని తట్టుకోడానికి నాకు శక్తి ఉండాలిగా, అందుకని నేనే ఊనబట్ట దల్చుకున్నాను."

నేను బలవంతాన కప్పు లాగేసుకున్నాను. ఇద్దరం చెరో కాస్త తాగేం 'అవునూ, ఇందాక నీతో అంత సేపు మాట్లాడేనే, దాని మీద నీ అభిప్రాయం ఏమిటీ!" సుబ్బులు నెమ్మదిగా స్పష్టంగా చెప్పింది.

"నాకేం సరిగ్గా బోధపడి చావవండీ అలాంటివి. నాలుగు చేతుల దేవుడు, నాలుగు బుర్రల దేవుడు, మూడు కళ్ళ దేవుడు—యిలాంటివి



## ఆట

ఆరుబైట బయల్లో
ఆ రాత్రులు గుర్తున్నాయా నీకు?
ఆకాశపు బల్లమీద
నక్షత్రాల పావుల్ని
పడిపించింది మనమే కదా
ప్రణయ క్రీడలో
మన అంగాల పాచికల్ని
మహోద్రేకంతో విసిరి
నక్షత్రాల పావుల్ని
రాత్రల్లా పడిపించాం, గుర్తుందా!
ఆ రాత్రు లేమయాయి?
ఏ కోపం వీచే గాలి
వాకై వీచ దివేళ,
అంగాల పాచికల్ని మనం విసరకున్నా
ఆట సాగిపోతోనే ఉంది

ఇస్మాయిల్

చూస్తే భక్తి కంటె భయమే ఎక్కువ నాకు. ఏదో తర తరాల నుంచి వస్తోంది కదా పెద్దలు చెప్పేరని రోజు ఓ ఊదొత్తి వెలిగించి, ఓ నీళ్ళ చుక్క చల్లి ఓ బెల్లంముక్క నైవేద్యం పెడతాను గాని యిరవై నాలుగ్గంటలూ అందులోనే మనసు పెట్టి కూచోడానికి మనసు రాదు నాకు. ఇందాక కూతుర్నెత్తుకుని నూకాలు వచ్చింది చూశారా - ఏమిటీ అలాంటి వాళ్ళ సమక్షంలోనే ఫ్రీగా ఉంటుంది నాకు. అంతే"

నిర్ఘాంత పోయాను నేను! ముల్లోకాలనీ ఏలే ఆ చల్లని తండ్రి కంటె ఈ ముష్టిముండ ఎక్కువని ఏం ధైర్యంగా చెబుతోంది!

చదువుకుని ఎక్కడ పైకి వచ్చేస్తారో అని ఆడాళ్లకి అది అందకుండా చేసిన మొగాళ్ళం ఎంత దగా పడ్డామో ఇప్పుడు తెలిసింది. మేం పుస్తకాలు చదువుతాం. అవి ఎక్కడివి? జీవితాన్ని చూసి రాసినవి. వీళ్ళు? డైరెక్ట్‌గా వీళ్ళు జీవితాన్నే చదువుతున్నారు! మా ఆధిక్యత మండినట్టే ఉంది!

ఆ నూకాలు బొత్తిగా పేచీకోరు అన్నావు కాదుటే?

"ఒక్క పేచీ కోరేకాదు. దొంగముండ కూడాను. నాకళ్ళు గప్పి బోలెడు నూకలు కొంగున కట్టుకుంది. పట్టుకుని, మిమ్మల్ని పిలుద్దామనుకున్నాను. మళ్ళీ నాకే జాలేసింది. ముగ్గురు పిల్లల తల్లి. ఇంతసేపు పని చేయించి నే యిచ్చిన రూపాయితో, దానికేం వస్తుంది? ఆ పిల్లని చూస్తే ముద్దేసింది. జోళ్ళు కొనుక్కోవే అని వేరే పావలా యిచ్చాను. ఆ నూకాలు మంచిది కానీండి దొంగది కానీండి. అదీ నేనూ జుత్తూ జుత్తూ పట్టుకోనీండి. కబుర్లు చెప్పుకోనీండి. అది ఓ మనిషండీ. నాకు తెలిసిన నేను ఊహించ గలిగిన మనిషి. ప్రేమించినా ద్వేషించినా నామంతనాలు మనిషితోనే. అంతకన్న నేను ఎదగలేదేమో, ఏం చెయ్యను!"

"అదేమిటే, మనిషికన్న గొప్ప మరెవరూ లేరూ? మనల్నందర్నీ పుట్టించిన భగవంతుడు లేడూ? నేనిలా రోజురోజుకి పైపైకి వెడుతూంటే నువ్వు కిందనే ఉండిపోదల్చుకున్నావా? ఇన్నాళ్ళు నాతో కాపురంచేసి ఈ వయస్సులో వచ్చిందిటే "ఉన్నాడో" అనే అనుమానం?" సుబ్బులు అంత నెమ్మదిగానే జవాబు చెప్పింది.

"పోనీ నా మాట వదిలెయ్యండి. కిందటి శలవలకి అమ్మాయి వచ్చినప్పుడు మనవడికి ప్రాణంమీదికి వచ్చింది గుర్తుందా? అప్పుడు మీరేం చేశారు? జ్వరంతో ఉన్న ఆ మనవణ్ణి ఎత్తుకుని, పక్కనే ఉంది గదా, సింహాచలం తీసుకెళ్లి ఆ నరసింహస్వామి విగ్రహం ముందు పడేశారా? లేదే! రిక్షా చేయించుకుని పిల్లల స్పెషలిస్టు దగ్గరికి తీసికెళ్లేం. దారి పొడుగునా మీరు దైవాన్ని ప్రార్థించినట్టు దాఖలాలేదు. ఉన్నట్టుండి "ఉన్నాడో, లేడో" అనేవారు! మీ అభిప్రాయం ఇంతరాత్రి వేళ డాక్టరు ఉంటాడో ఉండడో అనీ, అంతేనా?" అంటూ నవ్వింది.

"నీలాంటి నాస్తికులతో యింక వాదనేమిటి? ఇక నాలాంటివాడు ఎదురు చూడవలసింది పిలుపెప్పుడు వస్తుందో అనీ. అంతే" అన్నాను.

ఈ నెల ఎం. వో. వచ్చేసింది గనక పెద్దబ్బాయి నుంచి, యిక పోస్టుమేను కోసం, చూడక్కర్లేదు. ఇక రోజుకి రెండుసార్లు ఎక్కణ్ణుంచి పిలుపు వస్తుందో మీకు తెలిసింతే. ఇప్పటికే ఆలశ్యమైపోయింది. ఈనాటికి క్షమించి వంటింటిని కరుణించండి. మరో అప్పుడైతే పాతేద్దును. ఆకలి దంచేస్తోంది. హాయిగా పట్టుపంచ కట్టుకున్నాను.


మాచే బైండింగ్ చేయబడిన ఈ ప్రత్యేక సంచికకు

దీపావళి శుభాకాంక్షలు

# పరమేశ్వర్ బైండింగ్ వర్క్స్

1-8-196, చిక్కడపల్లి,

హైదరాబాద్-500 020.